నారద
వర్తమాన సమాచారం
జాతీయ తెలుగు దిన పత్రిక

నారద వర్తమాన సమాచారం

బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు శుభవార్త
తక్షణం 4జి సిమ్ ఉచిత సేవలు !

గుంటూరు బిజినెస్ ఏరియా జిఎం శ్రీధర్ వెల్లడి
నిమ్మరాజు చలపతిరావు హర్షం
కేంద్ర మంత్రి పెమ్మసాని , ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు కృతజ్ఞతలు

గుంటూరు,

బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు సిమ్ కార్డును అప్ గ్రేడ్ చేసుకుని 4జి సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ ఎస్ . శ్రీధర్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు . బిఎస్ఎన్ఎల్ దశలవారీగా పాన్ ఇండియా ఆధారంగా 4జి టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని చెప్పారు . అయినప్పటికీ చాలా మంది వినియోగదారులు ఇప్పటికీ తమ మొబైల్ సేవలను 2జి , 3జి సిమ్ లో మాత్రమే ఉపయోగిస్తున్నారన్నారు . కస్టమర్లకు వారి ప్రాంతాల్లో 4జి సేవలు ప్రారంభించినప్పుడు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు . వినియోగదారులు సిమ్ ను అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి , 3జి , 4జి సేవలను ఆస్వాదించవచ్చని చెప్పారు . 4జికి అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి సేవలు కొనసాగుతాయని తెలిపారు . 3జి సేవలలో అంతరాయం ఏర్పడుతుందని తెలియజేసారు. 54040కి సిమ్ అనే సందేశాన్ని పంపడం ద్వారా కస్టమర్లు తమ సిమ్ రకాన్ని సులభంగా తెలుసుకోవచ్చని , అలాగే 'నేమ్ ' అని సందేశము పంపడం ద్వారా తమ పేరును సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు . ప్రస్తుతం ప్రవేశపెట్టిన 4జి సిమ్ అప్ గ్రేడ్ ఆఫరును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .
ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల విస్తరణ పట్ల టెలికామ్ సలహా కమిటీ మాజీ సభ్యుడు , సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు . గడచిన మూడేళ్ల కాలంలో తమ కమిటీ హయాంలో పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కమిటీ చైర్మన్ హోదాలో ఈ విషయమై లోక్ సభలో ప్రస్తావించారని , ఆపై ప్రధాని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు . బిఎస్ఎన్ఎల్ 4జి సేవల వల్ల ముఖ్యంగా వెనుకబడిన పల్నాడు ప్రాంతవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చలపతిరావు తెలిపారు . ఈ సందర్భంగా గుంటూరు ఎంపీ, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , శ్రీకృష్ణదేవరాయలుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .

ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల విస్తరణ పట్ల టెలికామ్ సలహా కమిటీ మాజీ సభ్యుడు , సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు | 1